# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 95 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 28, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## మహారాష్ట్రలో మంత్రి సీతక్క

నాసిక్,(నమస్తే ఉదయం):
ఉత్తర మహారాష్ట్ర సీనియర్ అబ్జర్వర్‌గా నియమితులైన మంత్రి సీతక్క నాసిక్‌కు చేరుకున్న నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, స్థానిక నాయకులు మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికారు. నాసిక్ జిల్లాలో ఎన్నికల సరళిని, పార్టీ ప్రచార శైలిని మంత్రి సీతక్క సమీక్షించారు. ఎన్నికల్లో గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పలువురు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొంటారు. రెండు మూడు రోజులపాటు ఉత్తర మహారాష్ట్ర జిల్లాల్లోనే ఉండి... స్థానిక నాయకులను సమన్వయం చేయడంతో పాటు పార్టీ ఎన్నికల తీరును, అభ్యర్థుల ప్రచారాన్ని పర్యవేక్షించనున్నారు.










నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్

## ఘనంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె

# అను శ్రేయా, ఆదిత్యల వివాహం

**నూతన వధు వు వరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు**

శంషాబాద్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):
మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అను శ్రేయా ,ఆదిత్య ల వివాహం శంషాబాద్ లోని జీఎంఆర్ ఎరీనాలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి లు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,మాజీ మంత్రులు మల్లా రెడ్డి , సబితా ఇంద్రారెడ్డి , తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జగదీశ్వర్ రెడ్డి , వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు సునీత లక్ష్మా రెడ్డి , మాధవరం కృష్ణా రావు , కె పి వివేకానంద గౌడ్ , లక్ష్మా రెడ్డి , సుధీర్ రెడ్డి , కాలేరు వెంకటేష్ , ముఠా గోపాల్ , మాగంటి గోపీ నాథ్, వెన్నెం శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి , రాజ్ గోపాల్ రెడ్డి ,పోచారం శ్రీనివాసరెడ్డి , వివేక్ వెంకట స్వామి , ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ , ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు , నవీన్ రావు లు తదితరులు హాజరై వధవరులను ఆశీర్వదించారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే టి హరీష్ రావు



## ఇక నుంచి అధికారికంగా ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం

- సదర్ అంటే యాదవుల ఖదర్
- యాదవ సోదరులారా.. ధర్మం వైపు నిలబడండి
- సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 27(నమస్తే ఉదయం):
నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిది. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం. సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నేను ఆనాడే చెప్పా. ఇక నుంచి ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని.. ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా. సదర్ అంటే యాదవుల ఖదర్.సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలి. యాదవులు రాజకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు పంపించాం. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తాం. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారు. ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారు. మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం. ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడండి. ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్‌ది.
మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచ బోతున్నాం.యాదవ సోదరులు అవాకాశాలను అందిపుచ్చుకోవాలి. ఆనాడు ముషీరాబాద్‌లో అంజన్ అన్నను గెలిపించి ఉంటే మీవైపు నుంచి మంత్రిగా నిలబడేవారు. అంజన్ అన్న ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండా లని అనిల్‌కు రాజ్యసభ ఇచ్చాం. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది. యాదవ సోదరులారా.. ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఓడిద్దాం..

## కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌పై పోలీసుల దాడులు


**7 లీటర్ల మద్యం స్వాధీనం : ఎక్సైజ్ పోలీసుల వెల్లడి**

**పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు**

**పార్టీలో 14 మంది మహిళలు సహా 42 మంది**

**ఓ వ్యక్తి కొకైన్ తీసుకున్నట్టు నిర్ధారణ ం కావడంతో కేసు నమోదు**

**డ్రగ్స్ ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు**



హైదరాబాద్,అక్టోబర్ 27(నమస్తే ఉదయం):
జన్వాడ ఫామ్‌హౌస్‌పై గత రాత్రి సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫాంహౌస్‌లో పెద్ద శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించారని, 7 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, అందులో కర్ణాటక మద్యంతో పాటు విదేశీ లిక్కర్ కూడా ఉందని ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. పార్టీలో 14 మంది మహిళలు సహా 42 మంది పాల్గొన్నట్టు గుర్తించారు. పరీక్షల్లో ఓ వ్యక్తి కొకైన్ తీసుకున్నట్టు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేశారు. ఘటనా స్థలం నుంచి విదేశీ మద్యం, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీపై డ్రగ్స్ ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

**పరారీలో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల**

జన్వాడ ఫాంహౌస్‌పై దాడులు జరిగిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల పరారీలో ఉన్నారని ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఏ1గా ఫాంహౌస్ సూపర్ వైజర్ కార్తీక్, ఏ2గా రాజ్ పాకాల ఉన్నారని వివరించారు. దర్యాప్తు జరుగు తోందని, త్వరలోనే మరికొన్ని విషయాలు వెల్లడవుతాయని తెలిపారు.

## ఇక ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు?

హైదరాబాద్,అక్టోబర్27(నమస్తే ఉదయం):
ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కార్గోలో బుక్ చేసిన వస్తువులను వినియోగదారులకు ఇంటి వద్దకే అందించే సౌకర్యం ఈరోజు నుండి కల్పించ నున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా నేటి నుంచి హైదరాబాద్ లో హోండెలివరికి శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని వెల్లడించారు.





హైదరాబాద్ లోని 31 ప్రాంతాల నుంచి హోం, డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదారాబాద్‌లో ఎక్కడికైనా హోండెలివరి చేయవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా హోం డెలివరీ సేవలు అందించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు హోం,డెలివరీ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.



## 6 వేల మంది ఉద్యోగులకు రిటైర్మెంట్ డబ్బులు చెల్లించరా?

**- మాజీ మంత్రి హరీశ్‌రావు**

సిద్దిపేట,అక్టోబర్ 27(నమస్తే ఉదయం):
పదవీ విరమణ పొందిన మన్మోహన్‌కు శుభాకాంక్షలు. మన్మోహన్ నాకు కేసీఆర్ కుటుంబానికి ఎంతో ఆత్మీయులు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన వారి జీతాల నుండి కొంత భాగాన్ని కట్ చేసి.. ప్రభుత్వం రిటైర్డ్ అయినప్పుడు ఇచ్చే మీ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు.
రిటైర్మెంట్ అయిన చివరిరోజే రిటైర్మెంట్ డబ్బులు ఇవ్వాలి. కానీ, ఇప్పుడు రెండు, మూడు సంవత్సరాలు అయినా అందే పరిస్థితి లేదు.డీఏలు కూడా రెండు వస్తాయేమో అనుకుంటే.. కేవలం ఒక్క డీఏ మాత్రమే ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పరిచింది ఈ ప్రభుత్వం.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 15 డీఏలను ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చాము.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 6,000 మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. కానీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ డబ్బులు ఇంకా ఇవ్వలేదు. ప్రభుత్వ ఉద్యోగులుగా రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే డబ్బుతో వారు చేయాల్సిన బాధ్యతను, వారి అవసరాలను ప్లాన్ చేసుకుంటారు. ఈ ప్రభుత్వం పెట్టాడు ఉద్యోగులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది.
ఉద్యోగుల 20, 30 సంవత్సరాల కష్టార్జితాన్ని రిటైర్మెంట్ సమయంలో ప్రభుత్వం ఇవ్వకపోవడం దురదృష్టకరం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ అయిన చివరిరోజే రిటైర్మెంట్ డబ్బులు ఉద్యోగుల చేతికి వచ్చేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులకు ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలి.

## రాజకీయం అంటే యుద్ధభూమి..

# తాడోపేడో తేల్చుకునేందుకే వచ్చా...

- తమిళనాట దుమ్మురేపిన విజయ్ పార్టీ తొలి మహానాడు
- 8 లక్షల మంది హాజరు
- తమిళగ వెట్రి కళగం తొలి సభ సూపర్ హిట్
- తమిళ స్టార్ విజయ్ పార్టీ తొలి సభ, భారీ స్పందన



విల్లుపురం,అక్టోబర్ 27(నమస్తే ఉదయం):
తమిళనాడు విల్లుపురం జిల్లాలోని విక్రవాండిలో తమిళగ వెట్రి కళగం మొదటి మహానాడును ఏర్పాటు చేశారు. భారీ బహిరంగసభకు 8 లక్షలకు పైగా జనం వచ్చి ఉంటారన్న ప్రచారం రాజకీయ–మీడియా వర్గాల్లో జరుగుతోంది. విజయ్ తన ప్రసంగంలో సినిమా రంగం, రాజకీయం రెండు వేరువేరు అని తేల్చిచెప్పారు. రాజకీయం అంటే యుద్ధభూమి అని తాడోపేడో తేల్చుకునేందుకే వచ్చానని చెప్పాడు. పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.
తమిళనాడులో అధికార డీఎంకే పార్టీని ప్రతిపక్ష అన్నాడీఎంకే డీ కొట్టలేక పోతుంది. ప్రతిపక్ష పార్టీలలో రాజకీయ శూన్యత, బలమైన రాజకీయ నేతలు లేకపోవడం ఒక ప్రధాన కారణం. జయలలిత తర్వాత డీఎంకే పార్టీని ప్రతిఘటించే నేత లేకపోవడం, శశికళ జైలుపాలు అవ్వడం, అన్నాడీఎంకే రెండుగా విడిపోవడంతో బలహీనం అయినది. ఈ క్రమంలో యూత్‌లో తిరుగులేని ఇమేజ్, తమిళప్రజల్లో ఫాలోయింగ్ ఉన్న హీరో విజయ్ తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించడంతో, డీఎంకెకు విజయ్ పార్టీనే ఏకైక ప్రత్యామ్నాయమన్న భావన కనిపిస్తోంది.

## అసలు కంప్లైంట్ ఇచ్చింది ఎవరు?

- జన్వాడ ఫార్మ్ హౌస్ ఎక్కడ ఉంది?
- రాజ్ పాకాల ఇల్లు ఎక్కడ ఉంది?
- కేటీఆర్ బావమరిది కాబట్టి బద్నాం
- వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో చూస్తున్నాం
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్,అక్టోబర్ 27(నమస్తే ఉదయం):
రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. రాజ్ పాకాల స్వంత ఇల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేసుకున్నారు.కేటీఆర్ ప్రభుత్వంపై ఉధృతంగా ముందుకు వెళ్తున్నారు. టార్గెట్ చేసి రచ్చ చేస్తున్నారు. అసలు కంప్లైంట్ ఇచ్చింది ఎవరు వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్‌లో నాలుగు బాటిల్స్ ఎక్కువ ఉన్నాయి. ఆబ్కారీ, పోలీసులు పంచనామా చేసి నాలుగు బాటిల్స్ ఉన్నాయని చెప్పారు. వ్యక్తిని, వ్యక్తి కుటుంబాన్ని టార్గెట్ చేయడం రాజకీ యాల్లో పద్ధతి కాదు. జన్వాడ ఫార్మ్ హౌస్ ఎక్కడ ఉంది? రాజ్ పాకాల ఇల్లు ఎక్కడ ఉంది? గేటెడ్ కమ్యూనిటీలో చాలామంది ఉంటారు. కుట్రచేయాలనే పోలీసులు సోదాలు అంటున్నారు. కేటీఆర్ బావమరిది కాబట్టి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీ యాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయి. వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో చూస్తున్నాం. రాజకీయ పార్టీపైన, కుటుంబం పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా రాజ్ పాకాల ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం పోలీసులు చేశారు. దీని వెనుక బలమైన కుట్రకోణం ఉంది. రాష్ట్రంలో సమస్యలపై దృష్టి పెట్టండి. ఫార్మ్ హౌస్‌కు ఇంటికి సంబంధం ఏంటి? ప్రభుత్వం కుట్ర చేస్తోంది.

**రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర: వేముల ప్రశాంత్ రెడ్డి**

కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక కుట్ర చేస్తున్నారు. కేటీఆర్ బావమరిది స్వంతంగా ఫార్మ్ హౌస్ కట్టుకుని గృహ ప్రవేశం చేశారు.జన్వాడలో ఏం దొరకలేదు. గచ్చిబౌలిలో రాజ్ పాకాల ఇంట్లో సెర్చ్ చేస్తున్నారు. కేటీఆర్ పైన కక్ష తీర్చుకునేందుకు కుటుంబ సభ్యలను బలి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లోకి లాయర్లను పంపించాలి. పోలీసులు రాజ్ పాకాల ఇంట్లోకి వెళ్లి ఏదో ఒకటి పెట్టి కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.



జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై డిసిపి చింతమనేని శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

## జన్వాడ ఫార్మ్ హౌస్ రేవ్ పార్టీపై విచారణ జరిపించాలి

**- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై విచారణ జరిపించాలనిఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత పోలీస్ అధికారులను ఆదివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో శనివారం రాత్రి జన్వాడ ఫార్మ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ, డ్రగ్స్ వినియోగం, అనుమతి లేని మద్యం, తడితడ అంశాలు, మాజీమంత్రి కేటీఆర్ స్వయానా బావమరిది రాజు పాకాల ఇందులో నిందితుడు అని దానిపై సమగ్ర విచారణ జరిపి అందులో ఎవరు ఉన్న శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ అంశంపై సైబరాబాద్ పోలీస్ సీపీ కి ఫిర్యాదు చేసిన వారిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత , మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడిగా మల్లగల్ల యాదన్న

**రాజేంద్రనగర్, అక్టోబరు 27(నమస్తే ఉదయం):** బీఎస్ పి రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రాజేందర్ నగర్ లో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండేల ధర్మేందర్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా



రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షునిగా నియమితులైన మల్ల గల యాదన్నకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్

ఉపాధ్యక్షులు కాటిపాక రమేష్,జిల్లా ప్రదన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ ,జిల్లా కార్యదర్శి నితీన్ కిషోర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్ల గల యాదన్నను రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని అంద జేశారు. నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని కోరారు. అనంతరం యాదన్న మాట్లాడుతు, బీ ఎస్పి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నుకున్నాందుకు రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా కార్యవర్గానికి, సినియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలను, కుల, మత, జాతి,లింగబేదలు లేకుండా కలుపుకు పోతనన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలైన పోరాడి సాధించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు నియోజకవర్గం నూతన కమీటి ప్రకటించి ప్రతినిధులకు నియామక పత్రాలను అందించారు. అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లగల్ల యాదన్న ఉపాధ్యక్షులుగా బుడుత దశరత్ ప్రధాన కార్యదర్శిగా యాపచెట్టు యాద గిరి, కార్యవర్గ సభ్యులు దామోదర్ కోశాధికారిగా అదిరాల శ్రీనివాస్, రాజశేఖర్, పవన్, రవితేజ, బాలప్రసాద్, తదితరులు నియమితులయ్యారు.

## రైతు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర

**- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**

**మెదక్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** రైతు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర అందిస్తుందని మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు.ఆదివారం మెదక్ పట్టణం లోని దాయర లో వడ్ల కొనుగోలు కేంద్రం ను నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ... రైతు



సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన ఐఏఎస్‌లకు పోస్టింగ్

**విజయవాడ, (నమస్తే ఉదయం):** తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన ఐఏఎస్‌లకు ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఏపీ టూరిజం ఎండీగా ఆమ్రపాలికి పోస్టింగ్ ఇస్తూ టూరిజం అథారిటీ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించింది. కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్‌ను నియమించగా, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణికి బాధ్యతలు ఇస్తూ జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా అదనపు బాధ్య తలు ఇచ్చింది.

కార్మిక శాఖ అదనపు బాధ్యతల నుంచి నాయక్ ను రిలీవ్ చేసింది. పురావస్తు శాఖ కమిషనర్ వాణిమోహన్ ను బదిలీ చేసి, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. జీఏడీ నుంచి పోలభాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.








# నైపుణ్యాలు భవిష్యత్తులో బాగా డిమాండ్

**- పారిశ్రామిక డిజైనర్ అమిత్ కృష్ణ గులాటీ**

**సృజనాత్మకంగా ఉండే సామర్థ్యంతో భవిష్యత్తు మనుగడ**

**హైదరాబాద్, అక్టోబర్ 28(నమస్తే ఉదయం):** కలర్ చాంప్ ‘24 జాతీయ స్థాయి కళ(ఆర్ట్) పోటీ జరిగింది. భారతదేశం అంతటి నుండి వచ్చిన చిన్నారులు కళాత్మక ప్రతిభ ప్రదర్శించారు . కలర్ చాంప్ ’24, భారతదేశం అంతటా కళాత్మక ప్రతిభకు ప్రత్యేకమైన గొప్ప ప్రదర్శన హైదరాబాద్‌లో ఆదివారం శంషాబాద్‌లోని ఎస్ ఆర్ క్లాసిక్ కన్వెన్షన్‌లో జరిగింది.అమిత్ కృష్ణ గులాటీ, పారిశ్రామిక డిజైనర్, వ్యవస్థాపకుడు , విద్యావేత్త , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (NID) అహ్మదాబాద్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్చర్ (SPA) ఢిల్లీ , ఇండియన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (ISPP) ఢిల్లీలో విజిటింగ్ ఫ్యాకల్టీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అతను ఇంక్యుబిస్ సహ–వ్యవస్థాపకుడు కూడా – భారతదేశం యొక్క అగ్రగామి ఆర్కిటెక్చర్ & డిజైన్ కంపెనీలలో అది ఒకటి.దాదాపు 2000 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , గ్లోబల్ ఆర్ట్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కళలో తప్పు లేదా ఒప్పు ఉండదు. కళ ఎల్లప్పుడూ సరైనది. కళ ఒక ముఖ్యమైన నైపుణ్యం. ఇది ప్రజలను సంతోషపరుస్తుంది. కళ కష్టమైన విషయాలను సులభంగా నేర్చుకునేలా చేస్తుంది. ఒక చిత్రం కష్టమైన విషయాన్ని సులభతరం చేస్తుంది అన్నారు ఆయన

క్రిటికల్ థింకింగ్(విమర్శనాత్మక ఆలోచన), ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ (సమస్య పరిష్కార నైపుణ్యాలు), డిజైన్ థింకింగ్స్, క్రియేటివిటీ (సృజనాత్మకత) కొత్త యుగ నైపుణ్యాలు. ఈ నైపుణ్యాలు మీకు అత్యాధునికతను అందిస్తాయి. ఆ నైపుణ్యాలు మిమ్మల్ని మిగిలిన గుంపు నుండి వేరు చేస్తాయి . షార్ప్ మైండ్స్(పదునైన మనస్సులు), ప్రాబ్లమ్ సాల్వింగ్ మైండ్స్(సమస్యను పరిష్కరించ గలిగే ఆలోచనా విధానాలు) ఇప్పుడు ఎక్కువగా కోరుతున్నారు. ఈ నైపుణ్యాలు భవిష్యత్తులో బాగా డిమాండ్‌లో ఉంటాయి. బట్టీ కొట్టి నేర్చుకోవడం , రూల్ బేస్డ్ లెర్నింగ్(నియమ ఆధారిత అభ్యాసం) గతానికి సంబంధించిన విషయాలు. ఇప్పుడు మనకు మేధో కూలీలు అవసరం లేదు. ఇటువంటి పనులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) మరియు మెషిన్ లెర్నింగ్ ద్వారా చేయబడ తాయి. కంప్యూటర్లు చేయలేని నైపుణ్యాలు మనకు అవసరం. మన దేశం యొక్క మనుగడ మన మానవ సృజనాత్మకతపై ఆధారపడి ఉంటుంది. తగినంత సృజనాత్మక IT వ్యక్తులు కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేస్తారు, సాంకేతిక నిపుణులు కొత్త చిప్‌లను కనిపెడ తారు. విశిష్టత, పోటీతత్వ ప్రయోజనాలను కలిగి ఉండటం వల్ల పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవచ్చని అన్నారు.

అమిత్ పోటీ షీట్‌ను ఆవిష్కరించి, పోటీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పాల్గొనే వారు పెయింటింగ్, సృజనాత్మక డ్రాయింగ్ లేదా అక్కడికక్కడే ప్రకటించిన అంశంపై వారి ఊహను గీయాలి. చిత్రలేఖనం చేయవలసిన అంశం అప్పటికప్పుడే ప్రకటించారు.

ఆ అంశం “నేను నా ఎదో ఒక కల నెరవేరాలని కోరుకుంటున్నాను”. అనే అంశంపై చిన్నారులు చిత్రించారు. పాల్గొనేవారి వివిధ స్థాయిలను బట్టి పోటీ ఒక గంట నలభై ఐదు నిమిషాల నుండి రెండు గంటల నలభై ఐదు నిమిషాల వరకు కొనసాగింది.

17వ జాతీయ పోటీ–కలర్ చాంప్ ’24, కళాత్మక ప్రతిభ యొక్క గొప్ప ప్రదర్శన, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోయంబత్తూర్, ఢిల్లీ, జైపూర్ వంటి ఏడు భారతీయ రాష్ట్రాలు మరియు నగరాల నుండి పాల్గొన్నారు.గ్లోబాలార్ట్ ప్రోగ్రామ్ పిల్లల కళాత్మక , సృజనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.కొన్నాళ్ల విరామం తర్వాత రెండోసారి ఈ కార్యక్రమం హైదరాబాద్‌కు వచ్చింది. SIP అకాడమీ ఇండియా వ్యవస్థాపకుడు, ఎండి దినేష్ విక్టర్ భారతదేశంలోని Globalart వెనుక ఉన్న శక్తి మాట్లాడుతూ ... వారు 2005 నుండి 95000 మంది విద్యార్థులకు కళలో శిక్షణ ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం మేము ఏడు రాష్ట్రాల్లోని 145 కేంద్రాలలో 11000 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని ఆయన పంచుకున్నారు. కళ అనేది సృజనాత్మక వ్యక్తీకరణ అని ఆయన అన్నారు. పిల్లలు విభిన్నంగా ఆలోచించి జీవితంలో భిన్న మైన అంశాలను ఎంచుకోవాలని ఆయన కోరారు. మలేషియాకు చెందిన గ్లోబాలార్ట్ వరల్డ్‌వైడ్ సహ వ్యవస్థాపకుడు & COO అజిన్ థాంగ్, 21 సంవత్సరాలుగా గ్లోబాలార్ట్ వరల్డ్‌వైడ్‌కు చీఫ్ ట్రైనర్‌గా కూడా సేవలందించారు, పోటీ ప్రారంభోత్సవంలో పాల్గొనేవారికి ఆలోచించి సృజనాత్మకంగా ఎదగాలని సూచించారు.భారతదేశం యొక్క తరువాతి తరం యొక్క వినూత్న ఆలోచనలను ప్రదర్శించే కార్యక్రమం ఇది. పిల్లలు ప్రత్యక్షంగా పోటీ పడుతున్నప్పుడు వారి సృజనాత్మకత ఆకస్మికంగా ప్రవహిస్తుంది, వారి ఊహాత్మక ఆలోచన లను కళాత్మక కళాఖండాలుగా నేయడం, అని ఆయన జోడించాడు.

WWF సేవ్ ది టైగర్ మరియు క్లైమేట్ చేంజ్ కోసం ప్రచారాలలో గ్లోబాలార్ట్ పిల్లల పెయింటింగులు ప్రదర్శించింది. ఇండోనేషియాలోని బాలిలో 13 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులతో 2వ ప్రపంచ మంత్రివర్గ సమావేశంలో కూడా పిల్లల పెయింటింగులు ప్రదర్శించబడ్డాయి, అవి గ్లోబాలార్ట్ ప్రశంసా పత్రాలను సంపాదించారు. ఈ పోటీ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను కూడా కలిగి ఉంది

# ఫిట్నెస్‌లో పోలీసులకు శిక్షణ తరగతులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (నమస్తే ఉదయం) :** రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పోలీసులకు వారం లో ఒక రోజు ఫిట్నెస్ , క్రమశిక్షణ గురించి తరగతులు నిర్వహిస్తున్నారు. ఏసీపీ తుల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో , నరేందర్, వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నారు.

**ఫిట్ గా ఉండడానికె : ఏసీపీ తుల శ్రీనివాస్ :**

పోలీసులు ఫిట్ గా ఉండడానికి ప్రతి శనివారం వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో గంట సమయం ఫిట్నెస్ తోపాటు క్రమశిక్షణ గురించి తరగతులు నిర్వహిస్తున్నాం. అందరిని ఒకే చోట కలుసుకోవడం, వారి సూచనలు వినడం , వారికి ఫిట్నెస్ లో శిక్షణ ఇవ్వడం, విధి నిర్వహణలో నడుచుకోవాల్సిన విధానాలను తెలియజేయడం జరుగుతుంది.



రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్,



ఫిట్నెస్ శిక్షణలో పోలీసులు

## నేడు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

**మెదక్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సోమవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సోమవారం ఉదయం ఉ.10.30లకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం పాల్గొంటారు. మ. 12.00 లకు పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాని నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభిస్తారు. మ. 12:45 లకు పాపన్నపేట మండలం పోడ్చన్ పల్లి తాండాలో వడ్ల కొనుగోలు కేంద్రాని నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభిం చనున్నారుమ. 1:15 లకు పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాని నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభిస్తారు. సా. 2:00 లకు పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాని నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభిస్తారు. సా. 3:00లకు పాపన్నపేట మండలం శేరిపల్లి గ్రామంలో వడ్ల కొను గోలు కేంద్రాని నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారం భిస్తారు.

సాయంత్రం 6.30లకు చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామం లోని ముత్యాలమ్మ బోనాల కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరవుతారు.



# కవేలిగూడలో మంచినీటికి కటకట... ఇటుకల తయారీ పరిశ్రమకు భగీరథ నీరు

**శంషాబాద్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలం రామాంజపురం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కవేలిగూడలో మంచినీటికి తీవ్ర కటకట నెలకొన్నది. గ్రామానికి సరఫరా కావాల్సిన మిషన్ భగీరథ కృష్ణ మంచినీటిని స్థానికంగా ఉన్న ఇటుకల తయారీ పరిశ్రమ వారు ఉపయోగించుకోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు గ్రామస్తులకు తగినంత మొత్తంలో మంచినీరు సరఫరా కాకపోవడం జరగడం లేదని స్థానిక నాయకుడు పల్నాటి మహేష్ కుమార్ పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ వాటర్ మెన్ అక్రమంగా నీటిని ఇటుకల తయారీ పరిశ్రమకు ఇస్తున్నట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామస్తులకు సక్రమంగా మంచినీటి సరఫరా అదే విధంగా చూడాలని మహేష్ కుమార్ కోరారు. ఓవైపు మంచినీటి కోసం స్థానికులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు ఆ నీటిని ఇటుకల పరిశ్రమకు ఇవ్వడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.






మిషన్ భగీరథ పైప్ లైన్ నుండి ఇటుక తయారీ కేంద్రానికి నీటిని తరలిస్తున్న దృశ్యం, తాగునీటితో ఇటుక తయారు చేస్తున్న నిర్వాహకులు



రూపా దేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు

## శివరాంపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ టీచర్ రూపాదేవికి హిందీ విభాగంలో డాక్టరేట్

**- డాక్టర్ రూప దేవికి అభినందనల వెల్లువ**




రూపాదేవి

**రాజేంద్రనగర్, అక్టోబరు 27(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లికి చెందిన రూపా దేవి హిందీ విభాగంలో డాక్టరేట్ అందు కున్నారు. ఆమె శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. రాజేంద్ర యాదవ్‌కే కథ "సాహిత్య మే చేతన కే అయామ్" అనే అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని రూపాదేవి తెలిపారు. ఆమెను సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు అభినందించారు.

**అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న రూపాదేవి:**

శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న రూపాదేవి అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తూ చురు కైనా పాత్ర పోషిస్తుం టారు. చిత్రలేఖనం వేయడం, కవితలు రాయడం, వీణ వాయించడంతోపాటు పాఠశాలలో ఎలాంటి కార్యక్రమాలు జరిగినా ఆమె ముందుండి పనిచేస్తారు. డాక్టరేట్ పొందిన రూపా దేవికి ఉపాధ్యాయులతో పాటు జర్నలిస్టు మిత్రులు అభినందనలు తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

**నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జిఎం ఆర్**


**కొత్తకోట, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో పలు శుభకార్యాలు, పలు వివాహ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హాజరై నూతన



వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

## బుద్వేల్‌లో నవంబర్ 1వ తేదీన యాదవ సదర్

**- యాదవ సంఘం రంగారెడ్డి జిల్లా మజ్జిగ నరేష్ యాదవ్**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఏడాది యాదవ సోదరులు జరుపుకునే సదర్ ఉత్స వాలను బుద్వేల్‌లో నవంబర్ ఒకటో తేదీన నిర్వహిస్తున్నట్లు అఖిలభారత యాదవ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక నాయ కులతో కలిసి ఆయన మాట్లాడుతూ... బుద్వేల్ యాదవ్ సంఘము ఆధ్వర్యంలో సదర్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యాదవ్ బంధు వులందరు, డివిజన్ ప్రజలందరు కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయా గలరని నరేష్ యాదవ్ కోరారు.

## దేశాన్ని ప్రేమించే వారందరూ బిజెపిలో చేరాలి: కొండ పరమేష్ గౌడ్

**శంషాబాద్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** దేశాన్ని ప్రేమించే వాళ్ళందరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ శంషాబాద్ మున్సిపల్ నాయకుడు కొండా పరమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో పార్టీ సభ్యత్వాన్ని పూర్తి చేశారు. అధిష్టానం తమకు ఇచ్చిన టార్గెట్ కన్నా 100 మంది సభ్యులను ఎక్కువగా చేర్పించినట్లు పరమేష్ గౌడ్ తెలిపారు. బిజెపిలో చేరడానికి యువతీ యువకులతో మహిళలు వృద్ధులు కూడా ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో బలమైన శక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. శత్రు దేశాలు సైతం భారత్ ముందు తలవంచుకునే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల నియోజకవర్గం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వంలో బిజెపి గ్రామస్థాయి నుంచి పటిష్టంగా మారుతున్నదని పరమేష్ గౌడ్ తెలిపారు.




## వ్యవసాయ కోర్సుల ప్రవేశాలలో ప్రైవేటు సంస్థల మాయాజాలంలో పడొద్దు

**వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** తెలంగాణా రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక్కదానికే ఏ గ్రేడ్ తో కూడిన ఐకార్ గుర్తింపు ఉందని ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లితండ్రుల ప్రయోజనార్ధం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్లు తెలిపారు. గుర్తింపులేని ప్రైవేటు కళాశాలలతో రాజీూఖ కు ఎలాంటి సంబధం లేదని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకునే దళారుల మాటలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అలాంటి వ్యక్తులు, సంస్థలతో విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధం, భాగస్వామ్యం లేదని వివరించారు. ప్రవేశాల సమయం లో అప్రమత్తం గా ఉండాలని విద్యార్థులు, తల్లితండ్రులకి ఆయన సూచించారు. ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కోటాలో ఫీజులు భారీగా తగ్గించడమే కాకుండా... సీట్లు కూడా పెంచామని.. పెంచిన సీట్లను కౌన్సెలింగ్ ద్వారా ప్రతిభ ఆధారం గానే PJTAU రెగ్యులర్, ప్రత్యేక కోటా లో ప్రవేశాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి మధ్య దళారీలు, కన్సల్టెంట్ ల పైన ఆధార పడవద్దని, వారి మాయ మాటలని నమ్మ వద్దని ఉపకులపతి మరోసారి సూచించారు. ఇతర అనధికారిక వెబ్ సైట్‌లలో లభ్యం అయ్యే సమాచారానికి విశ్వవిద్యాలయానికి సంబంధం లేదని తెలిపారు. పెంచిన ప్రత్యేక కోటాసీట్ల భర్తీ కోసం ప్రస్తుతం ఆన్లైన్‌లో దరఖాస్తులు నవంబర్1వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని.. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ప్రవేశాలకి సంబంధించిన సమాచారం కొరకు తల్లితండ్రులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.pjtsau.edu.in మాత్రమే చూడవలసిందిగా ఉప కులపతి జానయ్య సూచించారు.



సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



సిడిసి చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న మాజీ టిడిపి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి**

**రైతు హితమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్**

**సీడీసీ చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**కొత్తకోట, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రంలో సీడీసీ చైర్మన్ పి. చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు) ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి తెలియజేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... కష్టపడితే కాంగ్రెస్ పార్టీలో పదవులు దక్కుతాయి అన్నారు, గత 40 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తూ, కష్ట కాలంలో పార్టీని వీడవకుండా పనిచేసిన విషయాన్ని గుర్తించి గొల్ల బాబు కి పార్టీ పదవి ఇచ్చి గౌరవించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన, గత ప్రభుత్వ విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ... గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తూ ...ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగా అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చామని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, అక్కడక్కడ సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు, సమస్యను పరిష్కరించి రుణమాఫీ చేస్తామని, త్వరలో రైతు భరోసా వేస్తామని తెలిపారు, వరి ధాన్యం కోతలు మొదలు కాకముందే రైతుల సౌకర్యార్థం వరి కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించామని, ఈ సీజన్ నుండి సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని తెలియజేసారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా అన్నారు.

నూతన సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు) ని మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాములు యాదవ్ తదితరులు పాల్గొని రామకృష్ణాపురం గ్రామం తరపున శు భాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్.**

**తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల నూతన కౌన్సిల్ అధ్యక్షులుగా జటావత్ రెడ్యా**



**బాలాపూర్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల సమావేశం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జర్పుల శివ నాయక్ ఆధ్వర్యంలో లెనిన్ నగర్ లో రమావత్ చత్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు... దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని తత్ఫలితంగా గిరిజనులపై దాడి చేసే దోషులకు శిక్షలు పడటం లేదని పగడ్బందీగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయా లని, అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు దక్కవలసిన భూములు దక్కకపోగా గిరిజనులు దున్నుకున్న భూములపై ప్రభుత్వ అధికారులు ఫారెస్ట్ అధికారులు పోలీసులు వారి భూముల నుండి వెళ్లగొట్టి గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఇది అన్యాయమని గిరిజనులకు దక్కాల్సిన వారి భూములు వారికి ఇచ్చి ప్రభుత్వం తరఫున పట్టా మంజూరు చేయాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ఎస్టీలకు జనాభాపరంగా కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలన్నారు. నిధులను దారి మర్లించడం వల్ల గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని వారి అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గిరిజన అభివృద్ధి కోసం కేటాయించడం వల్ల గిరిజన అభివృద్ధి సాధ్యమవుతుందని గిరిజన అభివృద్ధికి ప్రభు త్వాలు కట్టుబడి ఉండాలని గిరిజన చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని లేకపోతే గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 265 కోట్ల గిరిజన కార్పొరేషన్ సబ్సిడీరుణాలు 32,122 మంది లబ్ధిదారులకు వెంటనే విడుదల చేసి నూతన యాక్షన్ ప్లాన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల నూతన కౌన్సిల్ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జటావత్ రెడ్యా నాయక్ ,కార్యదర్శిగా రమావత్ చత్రు నాయక్ ఉపాధ్యక్షులుగా రవి నాయక్, సహాయ కార్యదర్శిగా కేతావత్ బాలు నాయక్, కోశాధికారిగా నేనావత్ కిషన్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా హన్మా నాయక్, కౌన్సిల్ సభ్యులుగా దత్తు నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, శాఖ కార్యదర్శులు పిచ్చి రాజు, శంకరయ్య , రైతు సంఘం మండల కార్యదర్శి జాజాల అంజయ్య, కిరణ్ నాయక్,నవీన్ నాయక్, మధు నాయక్, నాగరాజు నాయక్, రాజేష్ నాయక్, మధు చారి, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించుకుందాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 27(నమస్తే ఉదయం):** డివిజన్ ను సమగ్ర అభివృద్ధి చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో దక్షిణ కొరియా పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి సన్మానించారు. ప్రేమావతి పేట్,వాంబే కాలనీ, ఆప్కో కాలనీ, మార్కండేయ నగర్, పద్మశాలి పురం, సాయిబాబా నగర్ కాలనీ, బాబుల్ రెడ్డి నగర్ కాలనీలోని కాంగ్రెస్ కార్యకర్తలు,సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ...పార్టీలో ఉన్న పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి పథంలో నడిపించుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 46వ చిత్రం రణమండల

స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మాణ సారధ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై పీ ఎమ్ ఎఫ్ - 46వ చిత్రానికి సన్నాహాలు మొదలైయ్యాయి. భారీ యాక్షన్ డివోషనల్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కనుంది. హనుమంతుని నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో వీ ఎఫ్ ఎక్స్, యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు కీలకంగా ఉండనున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన, ఆదోని రణమండల దేవాలయంలో అట్టహాసంగా జరిగింది. రణమండల ఆంజనేయుని సన్నిధానంలో వేద పండితుల ఆశీర్వచనాలతో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ గారు సమక్షంలో రణమండల చిత్రం టైటిల్ ఎనౌన్స్ మెంట్ తో పాటు, ఫస్ట్ లుక్ కూడా విడుదలైంది. రణమండల ఆంజనేయని దేవాలయ క్షేత్ర నామాన్నే ఈ చిత్రానికి టైటిల్ గా పెట్టడం విశేషం. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు తర్వలోనే అధికారికంగా విడుదలవుతాయి. టైటిల్ ఎనౌన్స్ మెంట్ సందర్భంగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ తన స్వస్థలం ఆదోనిలో సినిమాలు షూటింగ్ చేయాలనే ఎప్పటినుంచో సన్నాహాలు చేస్తున్నప్పటికీ సరైన సమయం, కథ కోసం ఇన్నాళ్లు వెయిట్ చేయాల్సి వచ్చిందని, అయితే రణమండల కథ 2022 నుంచే సిద్ధం చేస్తున్నామని, పూర్తిగా ఆదోని పరిసర ప్రాంతాల్లోనే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జరుగుతుందని చెప్పారు. అలానే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు వివరాలతో పాటు, టెక్నీషయన్ల వివరాలు త్వరలోనే అఫీషయల్ గా ఎనౌన్స్ మెంట్ చేస్తామని తెలిపారు. రణమండల ఆంజనేయని సన్నిధిలో రణమండల టైటిల్ ఎనౌన్స్ మెంట్ జరగడం తనకు చాలా ఆనందాన్ని ఇచ్చిందని, నవంబర్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి రానున్న పీ ఎమ్ ఎఫ్ 47వ చిత్రాన్ని కూడా ఆదోనిలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభించి, పరిసర ప్రాంతాల్లోనే షూటింగ్ నిర్వహించే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిపారు.




## 'మజాకా'లో రీతూ వర్మ

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తాసహ నిర్మాత. ఈ మాస్ ఎక్స్‌ప్లోజివ్ ఎంటర్‌టైనర్ షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. 20 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో యాక్షన్ బ్లాక్స్ తో పాటు ప్రధాన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. తాజాగా మజాకా మేకర్స్ ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తోంది. సందీప్ కిషన్- రీతూ వర్మల హ్యుమరస్ అనౌన్స్మెంట్ వీడియో ఆకట్టుకుంది. సందీప్, రీతూ వర్మల మధ్య లైట్ హార్టెడ్ మూమెంట్స్ ని చూస్తోంది. రీతు పెళ్లి దుస్తులలో అందంగా కనిపించింది. సందీప్ కిషన్, రీతూ వర్మ తమ డైనమిక్ తమ డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో అన్ లిమిటెడ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించబోతున్నారు.





## సాయిదుర్గతేజ్18 మ్యూజిక్ డైరెక్టర్‌గా సెన్సేషనల్ కంపోజర్ -బి. అజనీష్ లోక్‌నాథ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎసాయిదుర్గతేజ్18 చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన "ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. ఆర్కాడీ వరల్డ్ లోకి ఈ స్నీక్ పీక్ చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. మేకర్స్ లేటెస్ట్ గా మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించనున్నారు. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమా కోసం మాస్ ఫీస్ట్ ఆల్బంని కంపోజ్ చేయబోతున్నారు.

## ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే 'అమరన్'

ప్రిన్స్ శివకార్తికేయన్ మల్టీలింగ్వల్ బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, R.మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. సాయి పల్లవి ఫిమేల్ లీడ్ గా నటిస్తున్నారు. దీపావళికి అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ చీఫ్ గెస్ట్ గా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. మీ అందరి ప్రేమకి థాంక్యూ. మిమ్మల్ని మళ్ళీ ఇలా మీట్ అవ్వడం చాలా హ్యాపీగా ఉంది. నేనెప్పుడూ ఇక్కడికి వచ్చినా మీరు చూపించే లవ్ చాలా స్పెషల్. అందుకే మా టీం ఈసారి ఇలాంటి స్పెషల్ మూవీ తో వస్తున్నాం. ఇదొక రియల్ హీరో స్టోరీ. మేజర్ ముకుంద్ వరదరాజన్, ఇందు రెబెకా ట్రూ స్టోరీ. అమరన్ ఒక సోల్జర్.. లవ్ డ్యూటీ ఫ్యామిలీ ఎలా ఉంటుందో డైరెక్టర్ రాజకుమార్ అద్భుతంగా చూపించారు. ఈ సినిమాలో నేను మేజర్ ముకుంద్ రోల్ చేశాను. ఇందుగా సాయి పల్లవి నటించింది. సాయి పల్లవి గారు ఎంత మంచి పెర్ఫార్మర్ అందరికీ తెలుసు. ఇందులో అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి జీవి ప్రకాష్ గారు ఇంటెన్స్ మ్యూజిక్ ఇచ్చారు. కమల్ హసన్ గారు సినిమాని నిర్మిం చద్మ ఈ సినిమాని మరింత స్పెషల్ గా మార్చింది. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన కమల్ హాసన్ గారికి థాంక్యూ సో మచ్ తెలుగులో రిలీజ్



చేస్తున్న సుధాకర్ రెడ్డి గారికి థాంక్యూ సో మచ్. మై స్పెషల్ విషెస్ టు నితిన్ బ్రదర్. ఈ సినిమాలో యాక్షన్ తో పాటు ఈక్వల్ లవ్ ఎమోషన్ ఉంది. అక్టోబర్ 31 దీపావళి రోజున అందరూ థియేటర్స్ కి రండి. ఈ సినిమా చాలా స్పెషల్ మూవీ.

## ఓటిటిలో ట్రెండింగ్‌లో పైలం పిలగా

అటు ప్రేక్షకుల నుండి ఇటు విమర్శకుల నుండి ప్రశంశలు దక్కించుకొని డీసెంట్ సక్సెస్ పొందిన 'పైలం పిలగా' సినిమాకు ఇప్పుడు ఓ టి టి లో కూడా విశేష స్పందన దక్కుతోంది. అక్టోబర్ 10 నుండి ఈటీవి విన్ ద్వారా స్ట్రీమింగ్ అవుతోన్న ఈ సినిమా, ఓ టి టి లో వచ్చే క్రైమ్, హారర్, అడల్ట్ కంటెంట్ కి భిన్నంగా పిల్లలు, పెద్దలు ఫామిలీ అంతా కలిసి కూర్చొని చూసే నీట్ అండ్ క్లీన్ కామెడీ ఎంటర్టైనర్ కావడంతో ఇప్పుడు ట్రెండింగ్లో ఉంది. మెలోడియస్ పాటలు, ఆకట్టుకునే డైలాగ్స్ ఈ సినిమాకు ప్లస్ అయ్యాయి. ఈ సినిమా కథ గురించి చెప్పుకోవాలంటే.....తను పుట్టి పెరిగిన ఊళ్లోనే పెద్ద బిజినెస్ స్టార్ట్ చేసి అంబాని లా ఎదగాలనుకునే ఒక పల్లెటూరి యువకుడి కథ. తన ప్రయాణంలో ఎదుర్కొన్న ఇబ్బందులు ముఖ్యంగా ప్రభుత్వ అనుమతుల విషయంలో బ్యూరోక్రసీలో ఉండే రూల్స్ , ప్రభుత్వ అధికారుల అలసత్వం, అవినీతి వల్ల విలువైన సమయాన్ని, డబ్బును ఒక దశలో ప్రేమించిన వాళ్ళు కూడా దూరమై చివరకు తన కుటుంబం, తన ఊరు బాగు కోసం ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడు అనేదే ఈ సినిమా. పల్లెలు, ప్రకృతి, పర్యావరణం, వ్యవసాయం, ఉపాధి, వలసలు, ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వం, లంచగొండితనం వంటి లోతైన అంశాలను సైతం హాస్యభరితంగా వ్యంగంగా మలచడంతో పాటు సెకండ్ హాఫ్ అంత ఒక మంచి మ్యూజికల్ నరేషన్లో భావోద్వేగాలు పండడం, ఊహించని క్లైమాక్స్ తో సినిమా మొదటి సీన్ నుండి చివరి సీన్ వరకు స్కిప్ చేయకుండా జనాలను స్క్రీన్ ముందు కూర్చోబెడుతుంది.





## బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్‌లో సంయుక్త

వరుస సక్సెస్ లతో టాలీవుడ్ లో దూసుకెళ్తోన్న హీరోయిన్ సంయుక్త సేవా కార్యక్రమాల్లో ముందుంటూ అందరి మనసులు గెల్చుకుంటోంది. బాలకృష్ణ ఆధ్వర్యంలోని బసవతారకం ఆస్పత్రి నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ ప్రోగ్రాంలో సంయుక్త పాల్గొంది. బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ కోసం ప్రచారం చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సంయుక్త పేర్కొంది. ఈ కార్యక్రమంలో హీరోయిన్ మీనాక్షి చౌదరి కూడా పాల్గొంది. పలువురు బసవతారకం ఆస్పత్రి వైద్యులతో కలిసి సంయుక్త బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ పై మాట్లాడింది. ఈ ఫొటోస్ ను తన సోషల్ మీడియా అక్కౌంట్స్ ద్వారా షేర్ చేసింది సంయుక్త. ఈ కార్యక్రమం గురించి సంయుక్త స్పందిస్తూ - బసవతారకం ఆస్పత్రి బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ వాకథాన్ లో పాల్గొనడం సంతోషంగా ఉంది. బ్రెస్ట్ క్యాన్సర్ పై పోరాటంలో మనమంతా ముందుకురావాలి. ఈ ఏడాది బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్ నెస్ తీసుకురావాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ముందుగానే బ్రెస్ట్ క్యాన్సర్ ను డిటెక్ట్ చేస్తే చికిత్సతో నయం చేయడానికి వీలు ఉంటుంది. మనమంతా ఈ అవేర్ నెస్ లో భాగమవుదాం అని చెప్పింది.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733